'ఉద్యోగుల కరువు భత్యాన్ని వెంటనే ప్రకటించాలి'

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 29: ఉద్యోగులకు ప్రతి ఆరు నెలలకూ ఒకసారి ఇచ్చే కరువు భత్యం (డీఏ)ని వెంటనే ప్రకటించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.నాగిరెడ్డి డిమాండ్ చేశారు. నాలుగు దఫాలుగా కరువు భత్యాన్ని ఇవ్వకుండా తాత్సారం చేయడం సరైంది కాదని అన్నారు. ఖమ్మంలోని తమ సంఘం జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయినప్పటికీ ఉద్యోగులకు రావాల్సిన రాయితీలను ఈ ప్రభుత్వం ప్రకటించకపోవడం బాధకరమని అన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వెంగళరావు, మనోహర్‌రాజు, విజయ్, పద్మ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

టీబీఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 29: తెలంగాణ బయాలాజికల్ సైన్స్ ఫోరం (టీబీఎస్ఎఫ్) నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఖమ్మంలోని ఎన్ఎస్పీ పాఠశాలలో సోమవారం జరిగిన ఫోరం జిల్లా కార్యవర్గ సమావేశంలో జీవశాస్త్రానికి పదోన్నతి పొందిన టీచర్ల బోధనాభ్యసన ప్రక్రియలపై రాష్ట్ర అధ్యక్షుడు పెసర ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాసరావు, డాన్‌బాస్కో, రామారావు, వై.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

ఇంగ్లిష్ టీచర్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి: పీఆర్‌టీయూ

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 29: పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్‌గా పనిచేస్తూ సస్పెన్షన్ గురైన శిరీషను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉమాకర్‌రెడ్డి, సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆమెపై ఆ సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు. సస్పెండ్ అయిన శిరీషను ఖమ్మంలో సోమవారం వారు కలిసి సంఘీభావం తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్మినేని అనిల్‌కుమార్, ముత్తినేని సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకి వినతి..

పేరువంచ టీచర్ శిరీషపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతూ పలు ఉపాధ్యాయ సంఘాలు, సబ్జెక్టు ఫోరాల బాధ్యులు సోమవారం డీఈవోని కలిసి వినతిపత్రం అందజేశారు. శిరీషకు పలువురు సంఘీభావం తెలిపారు.

కారు బోల్తా

కారులో ఉన్నవారిని రక్షిస్తున్న స్థానికులు

ముదిగొండ, జూలై 29 : అదుపు తప్పి కారు బోల్తాపడిన ఘటన ముదిగొండ మండలంలో సోమవారం చోటుచేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం.. వల్లాపురం గ్రామ శివారులో కారు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. గమనించిన స్థానికులు వెంటనే కారులో ఉన్నవారిని బయటకు తీశారు. బాధితులు మల్లన్నపాలెం గ్రామానికి చెందిన వారు కాగా.. స్వల్ప గాయాలతో బయటపడడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

'ఇన్ఫినిక్స్'కు ఎస్‌బీఐటీ విద్యార్థుల ఎంపిక

విద్యార్థినులను అభినందిస్తున్న ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ కృష్ణ

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 29: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫినిక్స్‌కు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సదరు ఇన్ఫినిక్స్ సంస్థ నాలుగు దశల్లో నిర్వహించిన ఎంపిక పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగాలు సాధించినట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థినులను చైర్మన్ కృష్ణ, కరస్పాండెంట్ ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు సోమవారం తమ కళాశాలలో అభినందించారు.

మానవత్వాన్ని చాటుకున్న రైల్వే హెడ్‌కానిస్టేబుల్

మతిస్థిమితంలేని వ్యక్తిని ఆర్‌కే ఫౌండేషన్‌కు అప్పగిస్తున్న రైల్వే హెడ్‌కానిస్టేబుల్

మధిర, జూలై 29 : మధిర రైల్వేస్టేషన్‌లో పనిచేస్తున్న జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ మానవత్వాన్ని చాటుకున్నారు. గత కొన్నిరోజులుగా మధిర రైల్వేస్టేషన్‌లో ఉంటున్న మతిస్థిమితంలేని వ్యక్తిని మధిరలోని ఆర్‌కే ఫౌండేషన్‌కు అప్పగించాడు. ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి అతడికి వైద్యచికిత్స చేయించారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు మృతి

మందడపు వీరమ్మ

మధిర రూరల్, జూలై 29 : మండల పరిధిలోని మాటూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు మందడపు వీరమ్మ(97) మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. సోమవారం పలువురు నాయకులు, గ్రామస్తులు, కుటుంబసభ్యులు ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

పెనుబల్లి, జూలై 29: కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన గుగులోతు కృష్ణకు సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. గుండెపోటు వచ్చిన సమయంలో కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నరసింహారావు అతనికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేసినా ప్రాణాలు దక్కకపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆళ్లపాడు హెచ్ఎం..

బోనకల్లు, జూలై 29 : మండలంలోని ఆళ్లపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మానుకొండ వెంకటేశ్వరరావు ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఖమ్మంలోని తన స్వగృహంలో మృతిచెందిన వెంకటేశ్వరరావుకు టీఎస్‌యూటీఎఫ్ మండల నాయకులు నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విజృంభిస్తున్న విషజ్వరాలు

తిరుమలాయపాలెం మండలంలో 40 డెంగీ కేసుల వరకు నమోదు

ఆసుపత్రికి పెరిగిన జ్వరపీడితుల తాకిడి

పాతర్లపాడులో జ్వరంతో వ్యక్తి మృతి

తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు

తిరుమలాయపాలెం, జూలై 29 : మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాలతో ప్రజలు విలవిలాడుతున్నారు. గత నెల రోజులుగా రోజురోజుకి విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. పాతర్లపాడు గ్రామంలో సోమవారం జడల శ్రీనివాస్(52) జ్వరంతో మృతిచెందాడు. వారంరోజుల క్రితం తిరుమలాయపాలెంలో బాలుడు జ్వరంతో మృత్యువాతపడ్డాడు. గడిచిన నెలరోజుల్లో తిరుమలాయపాలెం మండలంలో వైద్యాధికారుల లెక్కల ప్రకారం 40 డెంగీ కేసులు నమోదు కావడం గమనార్హం. ఒక్క జల్లేపల్లిలోనే 23 డెంగీ కేసులు నమోదు అయ్యాయి. ఇవి ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదైన కేసులు మాత్రమే. మండలంలోని గ్రామాల్లో డెంగీ బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారు అనేకమంది ఉన్నారు. మండలంలోని పాతర్లపాడు, జల్లేపల్లి, తిప్పారెడ్డిగూడెం, జూపెడ, హైదర్‌సాయిపేట, పిండిప్రోలు, చంద్రుతండా, జింకలగూడెం తదితర గ్రామాల్లో జ్వరాల తీవ్రత ఎక్కువ ఉంది. ఆయా గ్రామాల నుంచి తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి జ్వరపీడితుల తాకిడి పెరిగింది. ఆసుపత్రికి ప్రతిరోజు 200 మంది జ్వరపీడితులు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఏ గ్రామం చూసినా జ్వరాలతో ప్రజలు విలవిలాడుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్, ఉన్నతాధికారులు పదేపదే ఆదేశాలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదు. పీహెచ్‌సీ పరిధిలోని డాక్టర్లు, సూపర్‌వైజర్లు, హెచ్ఈవోలు, పీహెచ్ఎన్‌లు గ్రామాల్లో సక్రమంగా పర్యవేక్షణ జరిపి వైద్యసేవలు అందించలేకపోతున్నారు. గ్రామాల్లో ఉంటే ఆశ కార్యకర్తల మీదనే భారం వేస్తున్నారు. సర్కారు వైద్యం సక్రమంగా లేకపోవడంతో గత్యంతరం లేక రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించడంతో ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.

గిడ్డంగుల సంస్థ చైర్మన్‌ను కలిసిన గ్రానైట్ ట్రేడర్లు

గిడ్డంగుల చైర్మన్‌తో గ్రానైట్ ట్రేడర్స్ అసోసియేషన్ బాధ్యులు

రఘునాథపాలెం, జూలై 29: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా నియమితులైన రాయల నాగేశ్వరరావును ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియోషన్ నేతలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు నూనావత్ కిషన్ ఆధ్వర్యంలో చైర్మన్‌ను సత్కరించారు. అసోసియేషన్ బాధ్యులు అదాలత్ నరేందర్, బండి కృష్ణారావు, వెంపటి ఉపేందర్, షేక్ జానీ, బూర్ల కృష్ణ, షేక్ కహీం, నవీన్, శేషగిరి, శంకరాచారి, నర్సింహారావు, శ్రీకాంత్, భద్రం, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, దిలీప్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి స్పష్టమైన ప్రకటన చేయాలి

టీ.పాలెం ఆసుపత్రి ఎదుట ధర్నాలో అఖిలపక్ష నాయకులు

వంద పడకల ఆసుపత్రిని కొనసాగించాలని డిమాండ్

టీ.పాలెం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళన

తిరుమలాయపాలెం, జూలై 29 : మండల కేంద్రమైన తిరుమలాయపాలెంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని బదిలీ చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజలు ఆందోళన నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం భారీ ప్రదర్శనగా వెళ్లి బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ ఆందోళనలో బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, టీడీపీ, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, న్యూడెమోక్రసీ, ఎమ్మార్పీఎస్ తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తిరుమలాయపాలెంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూసుమంచి మండలానికి తరలించాలని ఆలోచన చేస్తున్నదని ఆరోపించారు. ఆసుపత్రి కొనసాగింపుపై స్థానిక పాలేరు ఎమ్మెల్యే, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎర్ర శ్రీను, బషీరుద్దీన్, కొమ్ము శ్రీను, కొలిచలం స్వామి, వీరయ్య, బీఆర్ఎస్ నాయకులు చావా వేణు, గంట కృష్ణ, గొలుసు ఉపేందర్, సీపీఐఎంఎల్ న్యూడమోక్రసీ నాయకులు ఎం.రాజేంద్రప్రసాద్, గొర్రెపాటి రమేష్, బీఎస్పీ నాయకులు కొమ్ము పుల్లయ్య, సీపీఐ నాయకులు రామకృష్ణ, బీఎస్పీ నాయకులు మట్టి దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

'వీధి లైట్ల'పై నిర్లక్ష్యం

వర్షాలు, విషపురుగుల వేళ కేఎంసీ, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

వీధుల్లో చిమ్మచీకట్లు.. ఇబ్బందుల్లో పాండురంగాపురం వాసులు

పాండురంగాపురంలో వెలగని వీధిలైటు

రఘునాథపాలెం, జూలై 29 : ఖమ్మం నగరంలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. ముఖ్యంగా రెండో డివిజన్ పాండురంగాపురంలో పరిస్థితి తీవ్రంగా ఉంది. నిర్వహణ బాధ్యతలు తీసుకున్న కాంట్రాక్టర్లు సరిగా పనిచేయకపోవడం, సంబంధిత అధికారులు సక్రమంగా పర్యవేక్షించకపోవడం వంటి కారణాలతో వీధుల్లో చిమ్మచీకట్లు అలుముకుంటున్నాయి. వర్షాలు కురుస్తున్న వేళ, విషపురుగులు సంచరించే సమయాన వీధుల్లో వీధులన్నీ అమావాస్యను తలపిస్తున్నాయి. వీధి దీపాలు వెలకగ చీకట్లు కమ్ముకున్న వేళ.. ఇళ్లలోని ప్రజలు బయటకు అడుగు పెట్టాలన్నా, వివిధ పనుల మీద బయటకు వెళ్లిన ప్రజలు తిరిగి ఇంటికి చేరుకోవాలన్నా భయాందోళన చెందాల్సిన పరిస్థితి. పాండురంగాపురంలోని అనేక వీధుల్లో వీధి లైట్లు కాలిపోయి వెక్కిరిస్తున్నాయి. నెలల తరబడి వెలగడం లేదు. ఇదే విషయమై సంబంధిత అధికారులను స్థానికులు అడిగితే.. 'లైట్లు ఫెయిలయ్యాయి. ఇప్పటికిప్పుడు రిపేరు చేసే పరిస్థితి లేదు. రిపేరుకు అవసరమైన మెటీరియల్ రావడం లేదు' అంటూ సమాధానం చెబుతున్నారు.

దివ్యాంగులకు రేపు బస్‌పాసుల పంపిణీ

దినేష్‌కుమార్, డిపో మేనేజర్, ఖమ్మం

ఖమ్మం రూరల్, జూలై 29 : మండలంలోని దివ్యాంగులకు ఈ నెల 31వ తేదీ బుధవారం టీజీ ఆర్‌టీసీ రాయితీ బస్సు పాసులను పంపిణీ చేయనున్నట్లు ఖమ్మం డిపో మేనేజర్ దినేష్‌కుమార్ తెలిపారు. ఏపీఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. 50శాతం రాయితీతో కూడిన బస్సుపాసులను అందజేస్తామని, దివ్యాంగులు తమ వెంట సదరన్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్, పాస్‌పోర్టు ఫొటో, రూ.50 తీసుకొని ఉదయం 10గంటలకు రావాలని సూచించారు.

జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లిటౌన్, జూలై 29: ఖమ్మం జిల్లా కేంద్రంతో పాటు, మండల కేంద్రాల్లో పని చేస్తున్న జర్నలిస్టులు అందరికీ ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సోమవారం సత్తుపల్లి ప్రెస్‌క్లబ్ ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన సండ్ర మాట్లాడుతూ.. నిస్వార్థంగా సేవలందించే జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించాలన్నారు. అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కూసంపూడి మహేష్, దొడ్డ హైమావతి, జడ్పీటీసీ కూసంపూడి రామారావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, ఉమామహేశ్వరరావు, నరసింహారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

'గోడౌన్‌లను పరిశీలించిన రాయల'

గోడౌన్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల

ఖమ్మం రూరల్, జూలై 29 : మండల కేంద్రంలోని గోడౌన్‌లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. పెద్దతండా పంచాయతీ పరిధిలోని గోడౌన్‌ల సామర్థ్యం, పనిచేస్తున్న హమాలీల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది, హమాలీల సమస్యలు తన దృష్టికి తీసుకరావాలన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు మొక్క శేఖర్, మేనేజర్ పద్మావతి, జే అంజనీ, ఆనంద్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: రాయల

రఘునాథపాలెం, జూలై 29: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పరిరక్షించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని జింకలతండా రోడ్డులో గల గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో సంస్థ ఉద్యోగులతో కలిసి సోమవారం ఆయన మొక్కలను నాటారు. గోదాములో నిల్వ ఉన్న విత్తనాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

'పాలెం' కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్

విద్యార్థినులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

రఘునాథపాలెం, జూలై 29: మండల కేంద్రమైన రఘునాథపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, తరగతుల నిర్వహణ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, భోజనం, కాస్మోటిక్స్ వంటి వాటిపై ఆరా తీశారు. హాస్టల్ ప్రాంగణాన్ని సందర్శించి వంట సరుకులను పరిశీలించారు. విద్యార్థినులతో ముచ్చటించి విద్యాలయంలోని సమస్యల గురించి తెలుసుకున్నారు.

కారేపల్లిలో పర్యటించిన అదనపు కలెక్టర్

కారేపల్లి, జూలై 29: కారేపల్లిలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం, తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ సోమవారం సందర్శించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో కిచెన్‌రూం, స్టోర్‌రూం, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి ధరణి దరఖాస్తుల పెండింగ్ సమస్యలపై తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి రోజువారి లక్ష్యం పెట్టుకొవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సంపత్‌కుమార్ ఉన్నారు.

దారి ఖర్చులకూ లేని దైన్యం..

ఆర్థిక ఇబ్బందుల్లో జాతీయస్థాయి కబడ్డీ క్రీడాకారుడు

రేపు అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు సతమతం

కబడ్డీలో తాను గెల్చుకున్న పతకాన్ని చూపిస్తున్న గౌతమ్ (ఫైల్)

ఖమ్మం సిటీ, జులై 29 : కబడ్డీ క్రీడలో అతడు మేటి. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల్లో ఎంతో ప్రతిభతో రాణించాడు. అంతర్జాతీయ పోటీల్లోకి పాల్గొనేందుకు అవకాశాన్ని పొందాడు. కానీ, అక్కడి వెళ్లేందుకు దారి ఖర్చులకూ లేని దైన్యంలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఖమ్మంలోని వికలాంగుల కాలనీకి చెందిన బొడ్డుపల్లి గౌతమ్ నయాబజార్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. చిన్ననాటి నుంచే కబడ్డీ అంటే అతడికి మక్కువ. దేశీయంగా అనేక పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. ఎందరో ప్రముఖులతో ప్రశంసలు అందుకున్నాడు. తాజాగా అండర్–17 విభాగంలో నేపాల్ దేశంలో ఆగస్టు 1 నుంచి జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. అతడి తండ్రి నగరంలోని ఓ రెస్టారెంట్‌లో పనిచేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ తరుణంలో కుమారుడి రవాణా ఖర్చులకూ ఆర్థికంగా సర్దుబాటు చేయలేని పరిస్థితి. తాను బయలుదేరేందుకు తక్కువ సమయమే ఉన్నందున దాతలెవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని కబడ్డీ క్రీడాకారుడు గౌతమ్ వేడుకుంటున్నాడు. నేపాల్ టోర్నమెంట్‌కు పంపిస్తే ఆ పోటీల్లో రాణించి ఖమ్మం జిల్లాతోపాటు దేశానికీ మంచి పేరు తీసుకువస్తానని చెబుతున్నాడు. ఆర్థిక సాయం అందించాలనుకున్న వారు 7093389033 నెంబర్‌కు ఫోన్ చేయగలరని వేడుకుంటున్నాడు.

ఢిల్లీలో విద్యార్థుల మృతికి 'వద్దిరాజు' సంతాపం

రఘునాథపాలెం, జూలై 29: ఐఏఎస్ సాధించాలనే లక్ష్యంతో ఢిల్లీలో కోచింగ్ తీసుకుంటూ మృతిచెందిన విద్యార్థులు తాన్వా సోనీ, నవీన్ దల్వెన్, శ్రేయా యాదవ్‌లకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. ఢిల్లీలో సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న సమయంలో వారు జలసమాధి కావడం బాధాకరమైన విషయమని అన్నారు. రాజ్యసభ సమావేశాల్లో భాగంగా సోమవారం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ప్రత్యేక ప్రస్తావన తీసుకొచ్చి ఈ విషయం గురించి చర్చించారు. భారీ వర్షాల కారణంగా వరదలో చిక్కుకొని ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రఘునాథపాలెం, జూలై 29: ఖమ్మంలోని టేకులపల్లి మహిళా ప్రాంగణంలో సాఫ్ట్ టాయిస్ మేకర్, బాస్కెట్/బ్రూమ్ మేకర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా ప్రాంగణాధికారి విజేత సోమవారం తెలిపారు. 10వ తరగతి, ఆపైన అర్హతలు కలిగి ట్రేడ్ సర్టిఫికెట్, అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 1లోగా మహిళా ప్రాంగణంలో సంప్రదించాలని సూచించారు. అదే రోజున మధ్యాహ్నం 3 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాల కోసం 7660022512 నెంబరులో సంప్రదించాలని కోరారు.

సమష్టి నిర్ణయం తీసుకోవాలి: డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 29: పాఠశాలల్లోని విద్యాసంబంధ విషయాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో సమష్టి నిర్ణయం తీసుకోవాలని డీఈవో సోమశేఖరశర్మ సూచించారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన ఉపాధ్యాయురాలు వాణి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల హక్కులని కాపాడాలని, క్రమశిక్షణ పెంచేందుకు కృషిచేయాలని, సున్నిత మనస్తత్వం కలిగిన విద్యార్థుల విషయంలో అంతే సున్నతంగా ఉండాలని సూచించారు. కాగా, ఈ కార్యక్రమంలో పద్మశ్రీ వనజీవి రామయ్యను సన్మానించారు. పీఆర్‌టీయూ నేతలు వైవీ, కృష్ణమోహన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న దండు ఆదినారాయణ

సత్తుపల్లిటౌన్, జూలై 29: ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ అన్నారు. సోమవారం సత్తుపల్లిలో జరిగిన ఉపాధి కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కోసం కుట్రలు పన్నుతుందన్నారు. ఇప్పటికైనా ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రమేష్, ప్రసాద్, సత్యనారాయణ, వెంకటప్రసాద్, రంజాన్, రాంబాబు, హమీద్, శ్రీనివాసరావు, అజయ్, రవి పాల్గొన్నారు.

పగడాల పాపయ్యకు నివాళి

వైరారూరల్, జూలై 29: వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పగడాల పాపయ్య ఇటీవల మృతి చెందాడు. సోమవారం పాపయ్య చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పారిశుధ్యాన్ని పట్టించుకోని అధికారులు

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొంతు రాంబాబు

వైరాటౌన్, జూలై 29: మున్సిపాలిటీలో పారిశుధ్యాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు ఆరోపించారు. సోమవారం వైరా సీపీఎం కార్యాలయంలో జరిగిన సుందరయ్యనగర్ శాఖ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశుధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని, పారిశుధ్యంపై కమిషనర్, చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బొంతు సమత, మందడపు రామారావు, తోట కృష్ణవేణి, కురుగుంట్ల శ్రీనివాసరావు, మల్లెంపాటి ప్రసాద్, రుద్రాక్షల నరసింహాచారి, వడ్లమూడి మధు, కంసాని మల్లికాంబ, వేదగిరి కళావతి, మాదినేని రజిని పాల్గొన్నారు.

పాతకమలాపురంలో చోరీ

కారేపల్లి, జూలై 29: మండలంలోని పాతకమలాపురంలో ఆదివార